# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 245 | వరంగల్ | శనివారం, 27 జూన్ 2026 | పేజీలు : 02




29న జనగామకు బీజేపీ జాతీయ అధ్యక్షుడి రాక 2



# తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

**వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య**

పాలకుర్తి వాణి, వర్ధన్నపేట : పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య పేర్కొన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో విద్యార్థులతో అంబేద్కర్ సెంటర్లో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, పోలీసులు, పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు, యువత సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటూ, సమాచారం అందించే ప్రజల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, యువత క్రీడలు, విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయిబాబు, పోలీసు సిబ్బంది ఫణి, శివ , ఉపాధ్యాయులు , విద్యార్థులు, పట్టణ యువత, ప్రజలు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న సూర్పనఖ వేషధారణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో సూర్పనఖ, లక్ష్మణ వేషధారణ పాత్రలు ఆకట్టుకుంది. జనసంద్రం మధ్య ఊరేగింపు, డప్పు తప్పులతో, యువత కేరేంతలు మధ్య ప్రధాన వీధుల వెంట సూర్పునక, లక్ష్మణ వేషధారణతో సందడి చేశారు. ఎల్లమ్మ కంటి సతీష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# 29న జనగామ కు బీజేపీ జాతీయ అధ్యక్షుడు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** బిజెపి పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ఈ నెల 29వ తేదీన జనగామ జిల్లాకు రానున్న నేపథ్యంలో , వారి పర్యటనను విజయవంతం చేసినందుకు పాలకుర్తి మండలంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ అధ్యక్షులు పర్యటన పార్టీకి ఎంతో ప్రతిష్టాత్మకమని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. పర్యటన సందర్భంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులను వారికి స్వాగత కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జనగామ జిల్లాలో పార్టీ బలోపేతానికి జాతీయ అధ్యక్షుల పర్యటన దోహదపడుతుందని, కార్యకర్తలు గ్రామ, బూత్ స్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ పర్యటన ఒక మంచి అవకాశమని పేర్కొన్నారు.ఈ సమావేశం లో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, జిల్లా st మోర్చా అధ్యక్షులు లకావత్ రవి,ధర్మిక సెల్ కన్వీనర్ ఈర్ల రాజు, మండల ప్రధాన కార్యదర్శిలు పెనుగొండ సోమేశ్వర్,వేల్పుల దేవరాజు, పూజారి మహేష్ గౌడ్,ఉపాధ్యక్షులు పబ్బ సంతోష్, గోనే అమరేందర్, మాజీ ఎంపీటీసీ దేవసాని కృపాకర్,బూత్ అధ్యక్షులు,వేమూరి శ్రీనివాస్, శ్రావణ్, కేరళ కర్ణాకర్, కాసోజుఉపేంద్ర చారి, గాదరి సోమయ్య, ఈర్ల పర్శరాములు, ఈర్ల కార్తీక్, బూత్ అధ్యక్షులు, బిఎల్ఎ 2 పాల్గొన్నారు.



## డ్రగ్స్‌పై అవగాహన

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ డీసీపీ రాజమహేందర్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఎస్టీ హాస్టల్లో డ్రగ్స్‌పై అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. సీఐ సత్యనారాయణ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటి నివారణ చర్యలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే ఆరోగ్యకరమైన జీవనశైలి యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా, విద్యార్థుల్లో సానుకూల ఆలోచనలు, ఆరోగ్యకరమైన వినోద కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు క్యారమ్ బోర్డులు, చెస్ బోర్డులను పంపిణీ చేశారు. అనంతరం వైద్యులతో కలిసి డీఅడిక్షన్ సెంటర్‌ను సందర్శించి అక్కడి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మాదకద్రవ్యాల వ్యసనం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి, కోలుకునే ప్రక్రియను కొనసాగిస్తూ పునరావాస దిశగా ముందుకు సాగాలని సూచించారు.

## గౌడ్ సమాజ అభ్యున్నతికి
# 'గోపా'వేదికగా సేవలు

### డాక్టర్ బండి సాయన్న గౌడ్


పాలకుర్తి వాణి, కామారెడ్డి : గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ("గోపా") ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభకు రంగా వెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ, గౌడ్ సమాజ అభ్యున్నతికి అధికారులు, ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ అందరూ ఒకే వేదికపైకి వచ్చి సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, సామాజిక చైతన్యం, రాజకీయ భాగస్వామ్యం పెంపొందించడంలో "గోపా" కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. జిల్లా కమిటీ ఏర్పాటు ద్వారా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గౌడ్ యువత, విద్యార్థులు, ఉద్యోగులను సంఘటితం చేసి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గోపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యల్మకంటి మీరయ్య గౌడ్, ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, కామారెడ్డి ఆర్‌టిఓ ప్రదీప్ గౌడ్, గట్టుపల్లి నరేష్ గౌడ్, ఉప్పునూతల రమేష్ గౌడ్, నిజామాబాద్ గోపాజిల్లా అధ్యక్షులు మెడ్డుల వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు అతిథులుగా హాజరై ప్రసంగించారు.





## సన్నీకి శుభాకాంక్షలు తెలిపిన కవిత

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఎడెల్లి సన్నీకి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులో కవితక్క ని మర్యాదపూర్వకంగా పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎ డెల్లి సన్నీ కలిశారు. ఈ సందర్భంగా కవిత వద్ద ఆశీస్సులు తీసుకున్నారు.



## నూతన వధూవరులను
# ఆశీర్వదించిన సురేష్ నాయక్

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు జాన్సమ్మ ఆదేశాల మేరకు, నెల్లిబండ తండా గ్రామానికి చెందిన మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ రాజా ద్వితీయ కుమార్తె వివాహ వేడుల కు కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించా రు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోనియా నరేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ నాయకులు రాజేష్ నాయక్, గిర్ని తండా సర్పంచ్ సుధీర్ నాయక్, చెరువు ముందు తండా గ్రామ సర్పంచ్ తూకారాం నాయక్, నెల్లి బండ తండా గ్రామ సర్పంచ్ రాకేష్ నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వార్డ్ సభ్యులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం



**పాలకుర్తి వాణి, లింగాలఘణపురం :** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు 'ముఖ్యమంత్రి సహాయ నిధి'గొప్ప వరమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడడంలో సీఎం రిలీఫ్ ఫండ్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం, లింగాల ఘనపూర్ మండలం, నెల్లుట్ల గ్రామానికి చెందిన మహమ్మద్ పర్వీన్ బేగంకు మంజూరైన రూ. 4,00,000 (నాలుగు లక్షల రూపాయలు) విలువైన సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. సాయం అందినందుకు లబ్ధిదారుని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ గౌడ్, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డు సభ్యులు వేల్పుల శోభారాణి, నల్ల విల్సన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ ఎల్లస్వామి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341